# రివ్యూ ఓవర్సిస్ కన్సల్టెన్సీని ప్రారంభించిన రామేశ్వర్‌గౌడ్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 23 మనం న్యూస్:** పట్టణంలోని ఆరవై ఫీట్ల రోడ్డులో నూతన రివ్యూ ఓవర్సిస్ కన్సల్టెన్సీని రాష్ట్ర మంత్రి, డిప్యూటి స్పీకర్ పద్మారావు కుమారుడు రామేశ్వర్‌గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... ఈ కన్సల్టెన్సీ ద్వారా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనే వారి కోసం జిల్లా కేంద్రంలోనే విదేశాలకు వెళ్లేందుకు కావాల్సిన విసా ప్రాసెస్ చేసే కార్యక్రమాన్ని ఈ కన్సెల్టెన్సీ చేసిపెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోపరైటర్లు నూకల బిజేష్‌రెడ్డి, మణికూమార్, వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.




# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 24 | ఆగస్టు | 2023 | పేజీలు : 7


# దేశానికే తెలంగాణ దిక్సూచి : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**వలిగొండ, ఆగస్టు 23 (మనం న్యూస్):**
వలిగొండ రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి గురువారం మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొని దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ ఫలాలు అందిస్తూ కెసిఆర్ తెలంగాణను దేశానికే దిక్సూచిగా మార్చాడని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నాడని పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని అన్నారు. అంతే కాకుండా రైతులకు రుణమాఫీ చేసి రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, నగరికల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, వలిగొండ ఎంపీపీ నూత రమేష్ రాజ్, రామన్నపేట ఎంపీపీ జ్యోతి బలరాం, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, సురకంటి వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాతారాజు ఉమా బాల నరసింహ, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, పడమటి మమత, మాజీ మార్కెట్ చైర్మన్ కోనపురి కవిత, మద్దెల మంజుల, నాయకులు కొమురెల్లి సంజీవరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, వలిగొండ రామన్నపేట గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడాలేని విధంగా అత్యధిక పెన్షన్లు

- అభివృద్ధి సంక్షేమానికి బడ్జెట్లో అధిక ప్రాధాన్యత
- ప్రతి ఇంటికి పెద్ద దిక్కులా ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాలు
- కేవలం పెన్షన్ల రూపంలోనే ఏడాదికి రూ.18,00,96 కోట్లు
- దివ్యాంగుల పించన్ పత్రాలను అందజేసిన మంత్రి జగదీష్‌రెడ్డి



**సూర్యాపేట ఆగస్టు 23 మనం ప్రతినిధి:**
దేశంలో ఎక్కడలేని విధంగా దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రపంచంలో ఎక్కడలేని విధంగా పథకాలు రాష్ట్రంలో అమలు అవుతున్నాయని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయం పక్కన పాత మిర్చియార్డు నందు దివ్యాంగుల పెన్షన్ రూ. 3016 నుండి రూ. 4016 కు పెంచిన మంజురు పత్రాలను మంత్రి దివ్యాంగులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... వికలాంగులలో చదువుకునే వారికి లాప్‌ట్యాప్‌లు, ఉద్యోగాలు చేసుకునేవారికి స్కూటర్లు, ఎలక్ట్రిక్ మోటర్ సైకిళ్లు, ప్రభుత్వం అందజేసిందని, దినికి ముఖ్యమంత్రి చంద్ర శేఖర్‌రావు దివ్యాంగుల మీద ఉన్న ప్రేమకు నిదర్శనమని కొనియాడారు. ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడుతున్నారో గమనించే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆడబిడ్డలను ఆదుకున్నాడని, అలాగే అన్నదాతలు అప్పుల పాలు కాకుండా రైతుబంధు పథకంద్వార పంట పెట్టుబడికి రూ. 10000 వేలను అందజేసిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందని పేర్కోన్నారు. రైతు బీమాతో పదిరోజులలో రూ.5ల క్షలు వెంటనే అందజేస్తున్న తెలంగాణ సర్కార్‌దేనని అన్నారు. దేశంలో గుజరాత్, మహారాష్ట్ర, యూపి, ఎంపి రాష్ట్రాలలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ముఖ్యమంత్రి సభలో చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. పేట నియోజకవర్గంలో ఆత్మకూర్‌ఎస్ 980 మందికి చివ్వెంల 692, పెన్‌పహాడ్ 937, సూర్యాపేట 790, పేట పట్టణంలో 1772, మొత్తం 5171 మందికి పెన్షన్‌ను అందజేయడం జరిగిందని పేర్కోన్నారు. అనంతరం కుడకుడ రోడ్డులో ఎస్‌జిఎం క్రికెట్ గ్రాండ్, అకాడమీని హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ప్రియాంక, పిడి కిరణ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పిటిసి జీడి బిక్షం, ఎంపిపి నెమ్మాది బిక్షం, కోచ్‌లు గోపాల్, తదితరులు పాల్గోన్నారు.




# మీ సేవ కేంద్రాల ద్వారా సకాలంలో సేవలు అందించాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు**



**భువనగిరి, ఆగస్టు 23 (మనం న్యూస్):**
మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో సేవలు అందించాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కర రావు మీసేవా కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. బుధవారం నాడు కలెక్టరేట్ సమావేశా మందిరంలో మీసేవా కేంద్రాల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జీ.ఓ. నెంబర్ 84 ద్వారా నోటరీ ల్యాండ్ రెగ్యులరైజేషన్ సంబంధించి ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే విధానంపై, ప్రభుత్వ ఉత్తర్వులు 58, 59 ప్రకారం జనరేట్ అయిన డిమాండ్ నోటీసులకు రుసుము తీసుకునే విధానంపై అవగాహన కలిగించారు.ప్రభుత్వం సూచించిన ధరల ప్రకారమే మీ సేవ కేంద్రాలు రుసుము వసూలు చేయాలని, ఏ సేవకు ఎంత రుసుము తెలిపే ధరల పట్టిక ప్రతి కేంద్రంలో తప్పకుండా ప్రదర్శించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో సేవలందించాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ మోసానికి బ్రేక్..
# బోగస్ కంపెనీతో బురిడీ

--సింగిల్ ఇన్వెస్ట్.. డబుల్ ప్రాఫిట్..రియల్ వ్యాపారం
--మాటున ఘరానా మోసం..రూ.4.50 కోట్లకు టోకరా
---పెట్టిన ఘనులు..జల్సాలకు ఖర్చు చేసి.. షూటింగ్
--ప్లాన్..బట్టబయలు చేసి నిధులు రికవరీ చేసిన పోలీసులు

వివరాలు 4లో



# ప్రత్యేక్ష రాజకీయాల్లోకి ఎన్ఆర్ఐ టీఎన్ విద్యాసాగర్

- ఆచార్య ఫౌండేషన్ ద్వారా సామాజిక సేవ కార్యక్రమాలు
- కాంగ్రెస్ నుండి టికెట్ ఇవ్వాలని అధిష్టానానికి దరఖాస్తు
- హుజూర్‌నగర్- కోదాడ ఎక్కడ నుండి అయిన పోటీకి సిద్ధం



**హుజూర్‌నగర్, ఆగస్టు23,మనంన్యూస్‌:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్లకు చెందిన ఎన్ఆర్ఐ టీఎన్(తంగెళ్ళపల్లి) విద్యాసాగర్ ప్రత్యేక్ష ఎన్నికల్లో పోటీ చేసి ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వస్తున్నానని తెలిపారు. పట్టణంలోని కనకమహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఎన్ఆర్ఐ టీ.ఎన్ విద్యాసాగర్ తన అనుచరులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..... ఆచార్య ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ఎంతో మంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించానని తెలిపారు. ప్రజలకు మరింతగా సేవలు అందించే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని స్థానికుడిగా తనకు నియోజకవర్గ ప్రజలు సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. నేను ఎవ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే ఉద్దేశంతో ఇప్పటికే అదిష్టానానికి గాంధీ భవన్‌లో దరఖాస్తు చేశానన్నారు. హుజూర్‌నగర్‌- కోదాడ నియోజకవర్గాల్లో ఏదోఒక ప్రాంతం నుండి పార్టీ టికెట్ ఇస్తే పోటీ చేస్తానని పార్టీ నుండి టికెట్ రాకున్న ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రజల మద్దతుతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తరవాత ప్రతిఒక్కరికి విద్య, వైద్యం, నివాసం, న్యాయం, ఫుడ్ అన్‌కాల్(ఆకలితో ఉన్నవారు ఫోన్ కాల్ చేస్తే అన్నం అందించే కార్యక్రమం), ఫుడ్ అన్ బ్లడ్(రక్తం అవసరం ఉన్నవారు కాల్‌చేస్తే బ్లడ్ డోనేట్ చేసే కార్యక్రమం) తప్పకుండా చేపడతానని తెలిపారు. ఈ 6అంశాలు నేను ఎమ్మెల్యేగా గెలిచిన గెలవకపోయిన తప్పకుండా ఆచార్య ఫౌండేషన్ ద్వారా కొనసాగిస్తానని నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. ప్రజలంతా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఫౌండేషన్ సభ్యులు టీఎన్. విద్యాసాగర్ అనుచరులు సోమగాని నరేందర్‌గౌడ్, తేజవత్ బాలాజీనాయక్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి టికెట్ కోసం అద్దంకి దరఖాస్తు



**తిరుమలగిరి ఆగస్టు 23 మనం న్యూస్‌:** తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం అద్దంకి దయాకర్ తరుపున గాంధీభవన్‌లో ఆయన అభిమానులు టి కూమార్‌రావు బుధవారం దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నావాబ్, చిరంజీవి, కృష్ణ, విజయ్, నాగునాయక్, రమేష్, మోహన్, ఏకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




**గరిడేపల్లి,ఆగస్టు23,మనంన్యూస్‌:** మండల పరిధిలోని అప్పన్న పేట ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెన్నులు పెన్సిల్లు, పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ చంద్రారెడ్డి, పాఠశాల హెచ్ఎం సైదులు, లయన్స్ క్లబ్ కోశాధికారి లింగబోయిన రామకృష్ణ, కందిబండ శ్రీనివాస్‌రావు, జిలకర రామస్వామి, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, అంగన్‌వాడి టీచర్ లక్ష్మీ, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటాచారికి నివాళులు అర్పించిన ఉపాధ్యాయుల బృంధం



**నడిగుడెం ఆగస్టు 23 మనం న్యూస్‌:** మండల పరిధిలోని సిరిపురం పాఠశాల వ్యాయామ టీచర్‌గా పని చేస్తు హత్యగురైన వెంకటాచారి మృతి చెందడంతో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తోటి ఉపాధ్యాయులు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరీ మాట్లాడుతూ..... ఖమ్మం జిల్లా కుసుమంచి మండలం, నాయకన్‌గుడెంకు చెందిన వెంకటచారి ఉపాధ్యాయుడు బాధ్యతను నిర్వహిస్తు క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా విద్యార్థులను చైతన్య పరిచేవాడని గుర్తు చేశారు. ఆయన క్రమశిక్షణలో ఎంతోమందికి ఆటలలో పథకాలు సాధించి పాఠశాలకు పేరుతెచ్చారని, వృత్తి పట్ల అంకితభావంతో పని చేసే ఉపాధ్యాయుడు విధులకు వస్తున్న సమయంలో నాయకన్‌గుడెం శివారులో గుర్తుతెలియని వ్యక్తులు గొంతు కోసి హత్యచేయడం బాధను కల్గించిందని అన్నారు. వెంకటచారి మృతి ఉపాధ్యాయ బృంధానికి తీరనిలోటని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మల్లెబోయిన మల్లేష్, అన్నపూర్ణ, జనార్ధన్, నాగమ్మ, ధనమ్మ, మోతిలాల్, వేణుగోపాల్‌రావు, షాకీర్, ఆలీబేగ్, వెంకట్‌రెడ్డి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఆశీర్వదించండిః ఎమ్మెల్యే



**నాగారం, ఆగస్టు23(మనం న్యూస్‌):** తుంగతుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మూడోసారి ఆశీర్వదించి గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం అర్వపల్లి, నాగారం మీదగా తిరుమలగిరికి వెళ్తున్న బైక్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాపై నమ్మకంతో మూడోసారి టికెట్ కెటాయించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయశారు. ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి నియోజకవర్గంలో టీఆర్ఎస్ జెండాను అత్యధికంగా మెజార్టీతో గెలించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాక్షేత్రాన్ని సందర్శించిన పుదుచ్చేరి ఎమ్మెల్యే



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు23(మనం న్యూస్‌):** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో అఖండ జ్యోతి స్వరూప నారాయణ స్వామి క్షేత్రాన్ని బుధవారం పుదుచ్చేరి ఎమ్మెల్యే ఆర్.బి అశోక్‌బాబు సందర్శించారు. ఈకార్యక్రమంలో క్షేత్ర విశిష్టతను క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్ధన్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్‌రావు, సూర్యాపేట నియోజకవర్గ కన్వీనర్ కర్నాటి కిషన్, మండల పార్టీ అధ్యక్షుడు వెన్న శశిధర్‌రెడ్డి, గజ్జల వెంకట్‌రెడ్డి, ఉప్పు శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లం మల్లయ్య యాదవ్‌తోనే అభివృద్ధి సాధ్యం



**నడిగుడెం ఆగస్టు 23 మనం న్యూస్‌:** కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో సెగ్మెంట్ మరింత అభివృద్ధి చెందుతుందని టిఆర్ఎస్వి విద్యార్థివిభాగం నాయకులు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరేష్, వెంకటేష్, శివకృష్ణ, మురళీ, వీరబాబు, నవీన్, భాస్కర్, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**ఆత్మకూర్(ఎస్) మనం న్యూస్‌:** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెల్పిన వివరాల ప్రకారం.......మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన వేల్పుల గురవయ్య(40) ఆర్థిక ఇబ్బందుల వలన తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి పొడి పోగా ఆది గమనించిన భార్య మంజుల పక్కింటి వ్యక్తి వీరబోయిన మహేష్ సాయంతో 108లో చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నందుగా మంగళవారం రాత్రి గురవయ్య మరణించాడని తనకు గల ఆర్థిక కారణాల వల్లనే మనస్థాపనానికి గురై పురుగుల మందు తాగి తన భర్త చనిపోయాడని మంజుల తెలిపారు. మంజుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

## యాదవులకు గొర్రెలు పంపిణీ



**గరిడేపల్లి,ఆగస్టు23, మనం న్యూస్‌:** మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో బుధవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో యాదవ కులస్తులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడవెల్లి చంద్రారెడ్డి, ఎంపీటీసీ కడప ఇసాక్, పశువైద్యాధికారులు డా. నాగేంద్ర, డా. సురేష్, గొర్రెల పెంపకం సహకారం సంఘం అధ్యక్షులు మధార్, వైద్యసిబ్బంది శేఖర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్లతో ఆత్మగౌరవాన్ని పెంచిన కేసీఆర్

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ,ఆగష్టు 23మనం న్యూస్:**దివ్యాంగుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా గడిచిన తొమ్మిది ఏళ్లలో పదివేల కోట్లు ఖర్చుపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ గారిదని,పెరిగిన ఆసరా పెన్షన్ రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షలకు పైగా లబ్ధి దారులైన దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా అందిస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యంగులకు అదనంగా పెన్షన్ పెంపుదల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని వికలాంగులకు ప్రోసిడింగ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పెరిగిన పెన్షన్ లతో దివ్యంగుల కుటుంబాల్లో నూతన వెలుగు అని,దేశంలో ఎక్కడలేని విధంగా దివ్యాంగులకు సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు.పెరిగిన 4016 పెన్షన్ లతో నియోజకవర్గంలో దాదాపు దివ్యంగులకు రూ.2, 21,36,192ల అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా గడిచిన తొమ్మిది ఏళ్లలో పదివేల కోట్లు ఖర్చుపెట్టిన ఘనత సీఎం కేసీఆర్ ది అన్నారు.పెరిగిన ఆసరా పెన్షన్ రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షలకు పైగా లబ్ధి దారులైన దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా అందిస్తుందని తెలిపారు.దేశంలో 16 రాష్ట్రాల్లో రూ.1000 వరకు పెన్షన్ అందిస్తున్నారు ,5రాష్ట్రాల్లో 2000లోపు పెన్షన్ ఇస్తున్నారు.కానీ దేశంలోనే ఏ రాష్ట్రం ఇవ్వలేనంతగా అత్యధిక పెన్షన్ రూ.4016 అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు.దివ్యాంగుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని,త ఒకవైపు జీవనోపాధికి భరోసా కల్పిస్తూ మరోక వైపు ఆసరా పెన్షన్ రూపంలో వారి జీవితానికి ఆర్థిక భరోసా అందిస్తున్న సీఎం కేసీఆర్ కి రాష్ట్ర దివ్యాంగుల సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నమని తెలిపారు.సంపద పెంచుతా పేదలకు పంచుతా అన్న నినాదంతో రాష్ట్ర పాలన మొదలుపెట్టిన కేసీఆర్ ఆ క్రమంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగ పథకాల రూపంలో అన్ని వర్గాలకు ఆర్థిక లబ్ధిని అందజేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకరి అజయ్ కుమార్,ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి,



మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్,వైస్ ఎంపీపీ రాణి బ్రహ్మయ్య,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, పట్టణ కౌన్సిలర్లు,టౌన్ పార్ట్ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,ఎంపీడీఓ విజయ,మండల ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్ట పడాలి

## – కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే చంద్రు లమాని



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 23 (మనం న్యూస్):** మండలంలోని పీఎస్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మకూరు(ఎం), గుండాల మండలాల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా కర్ణాటక రాష్ట్ర గడక్ ఎమ్మెల్యే చంద్రు లావాని విచ్చేశారు.ఈ సందర్భంగా చంద్రు లమాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే కాంగ్రెస్ లో గెలిసి బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోతరాని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్ట పడి పని చేయాలని అన్నారు. వివిధ గ్రామల నుండి 150 మంది పార్టీలో చేరారు. అనంతరం శివాలయం నుండి పీఎస్ గార్డెన్స్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని ఆర్ఎంపీ డాక్టర్ ప్రసాద్ వద్ద స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, సూదగని హరిశంకర్ గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, గుండాల మండల అధ్యక్షుడు మరాఠీ బీరప్ప,రెండు మండలాల శక్తి కేంద్రాల ఇన్చార్యులు భూత్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు అభినందనలు



**చింతపల్లి, ఆగస్టు 23 (మనం న్యూస్):** దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా రామావత్ రవీంద్ర కుమార్ పేరును ప్రకటించడం పట్ల గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు బుధవారం ఎమ్మెల్యేని కలిసి అభినందించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందించామన్నారు. దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ తోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అభినందించిన వారిలో దేవస్థాన కమిటీ చైర్మన్ కాశగోని యాదయ్య, బీఆర్ఎస్ గోడకొండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకుతోట నరసింహ, 9వ వర్డు సభ్యులు మామిడి మాధవి పరమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘాల నేతలే బీసీ ద్రోహులు : కూనూరు సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల, ఆగస్ట్ 23(మనం న్యూస్ ):** బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మీద బీసీ సంఘాల పేరుట అవాక్కులు, చవాక్కులు పేలుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, వేరే బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఖబర్దార్ అని తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హెచ్చరించినారు. మీ ఇద్దరి చరిత్ర ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ప్రతి ఒక్క బీసీ సామాజిక వర్గ ప్రజలకు తెలుసన్నారు, దశాబ్దాల కాలంగా బీసీ సంఘాల పేరుట మీరేదో బీసీల హక్కుల కోసం ఉద్ధరిస్తున్నట్టు బిల్డప్ కొట్టడం తప్ప మీరు సాధించింది ఏమీ లేదన్నారు. బీసీల కోటాలో ఒక పార్టీ ఎమ్మెల్యేగా, ఇప్పుడు ఇంకో పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ఆర్ కృష్ణయ్య తన స్వలాభం కోసం బీసీల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి పదవులు తెచ్చుకున్నాడు తప్ప బీసీల కోసం దశాబ్దాలుగా ఆయన చేసింది ఏమి లేదన్నారు. ఇంకో బీసీ సంఘం నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నించే, కించపరిచే పార్టీల చెంతన చేరి బీసీ సంఘాల ముసుగులో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ జాతిపిత ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అసత్యపు ఆరోపణలు చేస్తే తెలంగాణ నుండి తరిమికొడతామన్నరు. తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజల కోసం దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో బహుజనుల కోసం కేసీఆర్ ప్రవేశ పెట్టారాన్నరు. మీరు రోజు పత్రికలలో, మీడియా లో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి చదువుతూ వింటూ పార్టీలు ఇచ్చే ప్యాకేజీల కోసం పదవుల కోసం మా బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ మీద ఆరోపణలు చేస్తే సహించేది చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో, ఉప ఎన్నికల సమయంలో ఎంతమంది బీసీ అభ్యర్థుల తరపున మీరు పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థులు గెలవాలని ఎక్కడ ప్రచారం చేశారని మీకు బీసీలు ఎందుకు సపోర్ట్ చేయాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గంలో ఉన్న కులాలకు రాజ్యసభ, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు, మంత్రి పదవి, మార్కెట్ కమిటీ చైర్మన్ లలో రిజర్వేషన్లు,అన్ని కులవృత్తుల వారికి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఇచ్చినారు తప్ప మీరు బీసీ సంఘాల తరపున అడిగితే ఇచ్చినవి కావనీ గుర్తుంచుకోవాలన్నారు. మీ



సంఘాలకు తెలంగాణలో బీసీల మద్దతు ఉండదని మీకు పైరవీలు చేసుకోవడం చేయడం తప్ప, బీసీల హక్కుల కోసం పోరాటానికి పనికిరారని తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ రాష్ట్ర నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఉద్ఘాటించారు. బీసీల తో పాటు అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కృషి చేస్తున్నది ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం కు బీసీ సామాజిక వర్గం ప్రజల మద్దతు ఉంటుంది అన్నారు.

# వీధి కుక్కలపై చర్యలేవి ?



**చింతపల్లి, ఆగస్టు 23 ( మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోనీ వెంకటేశ్వరనగర్ (మాల్) లో వీధులలో కుక్కలు స్త్వర విహారం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో స్థానికులు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రధానంగా గోడకొండ్ల, వెంకటేశ్వరనగర్ ముత్యాలమ్మ కాలనీలో వీధి కుక్కలు పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి కుక్కలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**నాగార్జునసాగర్, ఆగస్టు 23 (మనం న్యూస్):** నాగార్జునసాగర్ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి గాను బివి,(ఈ హెచ్ సి), బీకాం, (సి ఎ), బీఎస్సీ(ఎం పి సి ఎస్), బిఎస్సి(బి జడ్ సి ) తదితర విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ రవీంద్ర చారి తెలిపారు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ సెప్టెంబర్ 4 అని ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో వచ్చి నేరుగా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చు అని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అడ్మిషన్లు కేవలం బాలురకు మాత్రమె అని అడ్మిషన్ తో ఉచిత హాస్టల్, భోజన సదుపాయాలు, ఉచిత పుస్తకాలు, దుస్తులు అందించబడతాయని ఆయన తెలిపారు. అడ్మిషన్ కు సంబంధించి వివరాలకు కళాశాల




ఏటీపీ శ్రీకాంత్ ని 9642046006 ఈ ఫోన్ నెంబర్ నందు సంపాదించవలెనని ఆయన అన్నారు.

# భారీ మోసానికి బ్రేక్.. బోగస్ కంపెనీతో బురిడీ

**నల్గొండ, ఆగస్టు 23 (మనం ప్రతినిధి) :** వారంతా రియల్ ఎస్టేట్ వ్యాపారులు.. రంగురంగుల బ్రోచర్లు.. కాగితాలపై ఎకరాలకొద్దీ వెంచర్లు.. అవి చూసినా.. వారి మాటలు విన్నా.. వెంటనే ప్లాట్లను కొనుగోలు చేయాలనిపించడం ఖాయం. ఇంతవరకు బాగానే ఉంది. కానీ అసలు విషయం తెలిస్తే నోరు వెళ్లబెట్టాల్సిందే. అక్కడ భూమి ఉండదు. అసలు అది రియల్ ఎస్టేట్ కంపెనీయే కాదు.. కానీ ఆ కంపెనీ పేరు మీద రూ.కోట్లలో లావాదేవీలు.. కార్పొరేట్ స్థాయిలో కార్యాలయం.. పదుల సంఖ్యలో ఏజెంట్లు.. సింగిల్ ఇన్వెస్ట్మెంట్ పెట్టండి.. ఏడాదిలోనే డబుల్ ప్రాఫిట్ పెట్టండి అంటూ ఆశ చూపడం వారి నైజం.. ఏజెంట్లకు 30 శాతం కమీషన్ ఎరగా చూపి రూ.కోట్లు నొక్కేసిన ఉదంతాన్ని నల్లగొండ ఎస్పీ అపూర్వరావు నేతృత్వంలో జిల్లా పోలీసు టీమ్ బట్టబయలు చేసింది. చేతిలో చిల్లి గవ్వ లేకుండానే 144 మందిని మోసగించి రూ.4.50 కోట్లు స్వాహా చేసిన రియల్ మాయగాళ్ల వ్యవహారాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన జిల్లా పోలీసు టీమ్ను భేష్ అనాల్సిందే.

**అసలేం జరిగిందంటే ..**

హైదరాబాద్లోని ఓంకార్ నగర్కు చెందిన మామిళ్ల గిరిప్రసాద్(34), బైరామల్గూడ పింకి నారాయణరెడ్డి కాలనీకి చెందిన బొద్దు వెంకటేష్(23) స్నేహితులు. వీరు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. అయితే ప్లాట్ల క్రయవిక్రయాలు చేయడం ద్వారా వచ్చే ఆదాయం జల్సాలు చేసేందుకు సరిపోకపోవడంతో కొత్త దందాకు తెరలేపారు. అప్పటికే వీరికి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కాస్తో కూస్తో అనుభవం ఉండడం వల్ల ఇతరులు చేసిన వెంచర్లలో ప్లాట్లు అమ్మిస్తామని చెప్పి.. యాజమానుల దగ్గరి నుంచి సదరు లేఔట్ కాపీలను తీసుకున్నారు. సరిగ్గా ఏడాది క్రితం బైరామల్గూడలో గోల్డెన్ ఈగల్ ఇన్ఫ్రా డవలపర్స్ పేరుతో బోగస్ రియల్ ఎస్టేట్ కంపెనీని ప్రారంభించారు. ఆ కంపెనీ పేరు మీద బ్రోచర్లు తయారు చేయించి సువర్ణావకాశం అంటూ కొత్త స్కీమ్కు ప్లాన్ చేశారు. 'రూ.10 లక్షలు పెట్టి ఒక ప్లాట్ కొనండి.. ఏడాది తర్వాత ప్లాట్ తిరిగిచ్చి రూ.20 లక్షలు తీసుకెళ్లండి..' అంటూ పెద్దఎత్తున ప్రచారం చేశారు. అప్పటికే కొంతమంది అమాయక కస్టమర్లను బురిడీ కొట్టించి సొమ్ము చేసుకున్నారు.

**కంపెనీ పేరు.. మకాం మార్చి ..**

కొన్నాళ్లకు అదే పేరుతో అప్పటికే రియల్ ఎస్టేట్ కంపెనీ ఉందనే విషయం తెలుసుకుని.. సదరు మాయగాళ్లు ఓంకార్ నగర్కు మకాం మార్చారు. అక్కడ ఐదు దుకాణాలను అద్దెకు తీసుకుని కార్పొరేట్ కార్యాలయం తరహాలో 'గౌతమ్స్ ఈగల్ ఇన్ఫ్రా డవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్' పేరుతో ఆఫీసు ఓపెన్ చేశారు. అయితే ఈ కార్యాలయంలో నమ్మకంగా పనిచేసేందుకు నానక్నగర్కు చెందిన బర్ల శేఖర్ను ఉద్యోగిగా నియమించుకున్నారు. అయితే ప్రతి కస్టమర్ నుంచి వచ్చే డబ్బులో 0.8 శాతం శేఖర్కు ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆఫీసు వ్యవహారాలన్నింటినీ బర్ల శేఖర్, బొద్దు వెంకటేష్ చక్కబెట్టేవారు.

**రూ.లక్ష పెడితే.. ఏడాదిలోనే డబుల్ అమౌంట్..**

వ్యాపారం స్లోగా ఉందనుకున్నారో.. ఏమోగానీ ఆ రియల్ మాయగాళ్లు.. 'గౌతమ్స్ ఈగల్ ఇన్ఫ్రా డవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్' పేరుతో పాంప్లేట్స్, బ్రోచర్లు, బుక్లెట్స్, నోట్ బుక్స్ ప్రింట్ చేయించి.. పెద్దఎత్తున మార్కెటింగ్ చేశారు. 'రూ.లక్ష నుంచి రూ.కోటి వరకు మా వెంచర్లో ఇన్వెస్ట్ చేయండి. ఏడాదిలోనే డబుల్ అమౌంట్ తీసుకెళ్లండి' అంటూ మార్కెట్లో మారుమోగించారు. దీన్ని నమ్మించేందుకు వీలుగా ముందుగానే ప్లాట్ అగ్రిమెంట్ కాగితాలతో పాటు పోస్ట్ డెటెడ్ చెక్కులు ఇచ్చి కస్టమర్లను బురిడీ కొట్టించారు. దీనికితోడు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో ఓంకార్ నగర్కు చెందిన మామిళ్ల గిరిప్రసాద్ పేరుతో పాటు సదరు కంపెనీ పేరుపై భూమి ఉన్నట్లు, వెంచర్ లేఔట్ కాపీలను చైతన్యపురిలో తయారు చేయించి అందరినీ బోల్తా కొట్టించారు.

**30 శాతం కమీషన్ పేరుతో ఎర ..**

మామిళ్ల గిరిప్రసాద్, బొద్దు వెంకటేష్ కలిసి తమకు అప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పరిచయం ఉన్న బట్టపల్లి గ్రామానికి చెందిన మాదగోని వెంకటేష్ గౌడ్ను కలిశారు. మా 'గౌతమ్స్ ఈగల్ ఇన్ఫ్రా డవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్' కంపెనీలో ఎవరైనా తెలిసిన వారు ఉంటే పెట్టుబడి పెట్టించండి.. అందుకు ప్రతిఫలంగా 30 శాతం కమీషన్ ఇస్తామని ఆశ చూపారు. అలా మాదగోని వెంకటేశ్ద్ను వారి వద్దే ఏజెంటుగా నియమించుకున్నారు. ఇతడితో పాటు బర్ల శేఖర్ సైతం తనకు తెలిసిన వారితో బోగస్ కంపెనీలో పెట్టుబడి పెట్టించి.. 30 శాతం కమీషన్ తీసుకోవడం గమనార్హం. ఇది చాలదన్నట్టు కస్టమర్లను తీసుకొచ్చిన వారికి 30 శాతం ఇస్తామని చెప్పడంతో మాదగోని వెంకటేశ్గౌడ్ తన కింద కొంతమందిని ఏజెంట్లుగా పెట్టుకున్నారు. అలా 30 శాతం కమీషన్ కోసం కక్కుర్తి పడి వెంకటేష్ గౌడ్ కస్టమర్లను పెద్దఎత్తున మోసం చేసి ప్లాట్లను కొనుగోలు చేయించారు. వీరితో పాటు మర్రిగూడకు చెందిన సుధాకర్, చెరుకు శ్రీరాములు, బీఎన్ రెడ్డి నగర్కు చెందిన పచ్చిపాల గణేష్, సురిగి రమేష్లు సైతం 30 శాతం కమీషన్ కోసం కస్టమర్లను తీసుకొచ్చి మోసగించారు.

**నమ్మించేందుకు బాండ్ పేపర్లు.. – పోస్ట్ డెటెడ్ చెక్కులు ..**


తమ కంపెనీలో ప్లాట్లు కొనుగోలు చేసేందుకు వచ్చిన కస్టమర్లకు ఏలాంటి అనుమానం రాకుండా మామిళ్ల గిరిప్రసాద్, బొద్దు వెంకటేష్లు గిరి ప్రసాద్ కంపెనీ పేరు మీద ఇన్వెస్టర్ల అందరిని పిలిచి పార్టీ పెట్టి మా కంపెనీ మంచి లాభాలు ఇస్తుంది అని చెప్పి కొంత మంది తమకు కావాల్సిన వాళ్ళకి డబ్బులు పంచినట్లు నమ్మించి బాండ్ పేపర్లు రాసివ్వడంతో పాటు ప్రామిసరీ నోట్లు, పోస్ట్ డెటెడ్ చెక్కులపై సంతకాలు పెట్టి ఇచ్చేవారు. ఇదిలావుంటే.. అలావచ్చిన డబ్బులో 30 శాతం ఏజెంట్ కమీషన్ పోగా, మిగిలిన దాంట్లో 40 శాతం జల్సాలు, సినిమా షూటింగ్లకు మామిళ్ల గిరిప్రసాద్, బొద్దు వెంకటేష్లు ఖర్చు చేసేవారు. మరో 30 శాతం డబ్బును మాత్రం ఎవరైనా కస్టమర్లు వచ్చి మా డబ్బు వెనక్కి ఇవ్వాలని గొడవ చేస్తే.. ఇచ్చేందుకు వీలుగా ఆఫీసులోనే దాచిపెట్టడం కొసమెరుపు. ఇప్పటివరకు ఈ మాయగాళ్లు 144 మందిని మోసం చేసి రూ.4.50 కోట్లు స్వాహా చేశారు. ఇదిలావుంటే.. ఆగస్టు 6న అన్నపూర్ణ స్టూడియోలో 'గౌతమ్స్ ఈగల్ ఇన్ఫ్రా డవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్' ప్రొడక్షన్ నంబర్ 1 పేరు మీద సినిమా షూటింగ్ ప్రారంభించడం హైలెట్ అని చెప్పాలి. ఈ షూటింగ్కు సైతం అమాయక కస్టమర్లను మోసగించిన డబ్బుగానే పోలీసులు తేల్చారు. ఒకవేళ బాధితులంతా వచ్చి డబ్బులు ఇవ్వాలని బలవంతం చేస్తే ఐపీ పెట్టి పరారయ్యేందుకు సదరు నిందితులు మామిళ్ల గిరిప్రసాద్, బొద్దు వెంకటేష్లు స్కెచ్ వేశారని నల్లగొండ జిల్లా పోలీసు టీమ్ గుర్తించింది.

**అక్రమాలకు పాల్పడితే ఎవ్వరినీ వదలిపెట్టబోము : ఎస్పీ**

అక్రమాలకు పాల్పడితే ఎవ్వరినీ విడిచిపెట బోము. సువర్ణావకాశమంటూ అమాయక ప్రజలను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుం టాం. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగినా తమ దృష్టికి తీసుకురావాలి. రియల్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

# చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో సంబరాలు

**మోత్కూరు, ఆగస్టు 23(మనం న్యూస్) :** చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు సందర్భంగా ప్రపంచంలో ఏ దేశము వెళ్లలేని చంద్రుని పైకి భారతదేశపు చంద్రయాన్-3 విజయవంతంగా దిగడాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు భారతదేశ ప్రతిభను, ప్రతిష్టను ప్రపంచంలో చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తలను ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మోత్కూరు మండలం అధ్యక్ష కార్యదర్శులు ఓ సత్యనాద్, మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి ,కోశాధికారి బస రవి, జిల్లా డైరెక్టర్లు పన్నాల శ్రీనివాసరెడ్డి, ఎస్ ఎన్ చారి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు బి. మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు



## అర్వపల్లి దేవాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్కుమార్



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు23(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ దావుల వీరప్రసాద్యాదవ్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో ప్రత్యేకమైన గజమాలను తయారు చేసి క్రేన్ సాయంతో ఎమ్మెల్యేకు వేయించి సన్మానం చేశారు. 1500మందితో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గాదరి కిశోర్కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదం, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తుంగతుర్తిలో హాట్రిక్ విజయం సాధిస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో డిపాజిట్ కూడా దగ్గదని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్య, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, సర్పంచ్ బైరబోయిన సునితారామలింగయ్య, ఎంపీటీసీ కునుకు పద్మశ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు పట్ల హర్షం..!!

### రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 23 (మనం న్యూస్) :** నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5,08,756 మంది రైతులకు రూ. 609,67,03,161 లక్షల రూపాయల మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం పట్ల బుధవారం నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతు బీమా, రైతు బంధు, రుణమాఫీ, 24ఉచిత విద్యుత్ ఇస్తూ దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని కొనియాడారు.

## టీపీసీసీకి దరఖాస్తు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, ఆగస్టు 23(మనం న్యూస్):** త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన అభ్యర్థిత్వ ఖరారు కోసం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేనవత్ బాలునాయక్ గాంధీ భవన్ లో నేడు టీపీసీసీ కి దరఖాస్తు చేసుకున్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఇక రాంరాం

## నకిరేకల్ ఆత్మీయ సమ్మేళనంలో వేముల

**నకిరేకల్, ఆగస్టు 23,(మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం బిగ్ షాక్ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నకిరేకల్ నియోజకర్గం నుంచి మరోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు టికెట్ ప్రకటించడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన వేముల వీరేశం. బుదవారం తన అనుచరులు, కార్యకర్తలతో భారీ సమావేశం నిర్వహించి బీఆర్ఎస్ కు రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు.ఆయన త్వరలోనే కాంగ్రెస్లో చేరవచ్చని తెలుస్తుంది. తన భవిష్యత్తు కార్యాచరణలో వారం రోజుల్లోగా వెల్లడిస్తానని తెలిపారు. తన అనుచరులతో జరిగిన సమావేశంలోనే ఆయన రాజీనామా నిర్ణయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ అధిష్టానం తీరుపైన, జిల్లా మంత్రి జి.జగదీశ్రెడ్డిపైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.సీఎం కేసీఆర్, కేటీఆర్ మూలాలను మరిచిపోయారని, నాలుగున్నరేళ్లుగా పార్టీలో బాధలు పడ్డానని, తనపై, తన అనుచరులపై అనేక కేసులు పెట్టి వేధించారన్నారు. బరాబార్ తాను మాజీ నక్సలైట్నే, పేద ప్రజల కోసం పనిచేసే వ్యక్తినేనన్నారు. నా గెలుపే అన్నింటికి సమాధానం చెబుతుందని, ప్రముఖ రాజకీయ పార్టీ ద్వారానే ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. జిల్లా పార్టీ నాయకత్వం నాపట్ల అధిష్టానానికి తప్పుడు సమాచారం ఇచ్చిందన్నారు.మంత్రి జి.జగదీశ్రెడ్డి నియోజకవర్గానికోక నీతి పాటిస్తున్నారని, ఇతర నియోజకవర్గాల్లో చాలా మందిని ప్రొత్సహిస్తున్న ఆయన నకిరేకల్లో మాత్రం దానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడంటూ వీరేశం మండి పడ్డారు. జిల్లా మంత్రి చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారన్నారు. నేను ఎవరికి ఏనాడు ద్రోహం చేయలేదని, నాపై మంత్రికి ఎందుకు మనసు సానుకూలంగా లేదో తెలియడం లేదని, ఇందుకు వారు చరిత్ర హీనులవుతారంటూ విమర్శించారు.జిల్లా మంత్రికి నాకు పార్టీలో సభ్యత్వం ఇచ్చే శక్తి కూడా లేకపోయిందని, పూర్తిగా ఎమ్మెల్యేకు దాసోహమై పనిచేస్తున్నారన్నారు. ఈ రోజు నుంచి మీకు నాకు రాంరాం అంటు మంత్రి జగదీశ్రెడ్డిని ఉద్దేశించి వీరేశం వ్యాఖ్యానించారు. నకిరేకల్లో నేను బరాబర్ పోటీ చేస్తానని, నేను రాజకీయంగా ఒక నిర్ణయం తీసుకున్నాకా మీ బండారం బయటపెడుతానన్నారు.మీడియాలో నాపై అనేక కథనాలు రాయిస్తున్నారని, ఎమ్మెల్సీ ఇస్తారని రాయించారన్నారు. తాగుడికి, గంజాయి అలవాట్లపై నేను ఏ పరీక్షలకైనా సిద్ధమన్నారు. నియోజకవర్గంలో దారుణాలపై జిల్లా మంత్రికి, ఎమ్మెల్యే చిరుమర్తికి బహిరంగ చర్చకు రావాలని తాను సవాల్ చేస్తున్నానన్నారు. నాకు శత్రువులు ఎవరు లేరని, నేను ఏది చేసినా పార్టీ కోసమే చేశానన్నారు. ప్రజా సేవ కోసమే తాను రాజకీయాల్లో కొనసాగుతున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పూజర్ల శంబయ్యతో పాటు దాదాపుగా 90 మంది ఎంపీటీసీలు సర్పంచ్ లు డైరెక్టరలు, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్ లు ప్రస్తుత ప్రజాప్రతినిధులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని విభాగాల నాయకులు పెద్ద ఎత్తున మూకుమ్మడిగా రాజీనామా చేశారు.



# మునుగోడు బరిలో ఉంటాం

## --సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం
## ---కెసిఆర్ మిత్ర ద్రోహి

**చండూరు, ఆగస్టు 23( మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఓడించడమే తమ ప్రధాన లక్షమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారంసిపిఎం చండూరు మండల కమిటీ సమావేశం సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మునుగోడు బరిలో వామపక్ష పార్టీలు పోటీ చేస్తాయనివారు అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిని ఓడించడం కోసం బిఆర్ఎస్ ను కలిశామని, బిజెపికి వ్యతిరేకంగాపనిచేసే పార్టీలు ఏకంగా ఉండాలనేది తమ నిర్ణయమని వారు అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమకు పొత్తుపై స్పష్టత ఇవ్వకుండా, నేరుగాఅభ్యర్థులను ప్రకటించడంసమంజసం కాదనివారు అన్నారు మునుగోడు ఉప ఎన్నికలో మండలానికి ఓ మంత్రి, గ్రామానికి ఒఎమ్మెల్యే గత ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలనివారు అన్నారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో లింకు రోడ్లు, బీటి రోడ్లువేస్తామని హామీ ఇచ్చిఇంతవరకు ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదనివారు అన్నారు. .వామపక్షాలు లేకపోతే మునుగోడు ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ఏమయ్యేది అని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మునుగోడులో ఎలా గెలుస్తుందో,తమ సత్తా ఏంటో చూపిస్తామని వారు అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎంఈ రెండు పార్టీలు కలిసే పని చేస్తామనివారు అన్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ కలిసి ఉంటామని ప్రకటించి, ఇప్పుడు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోసీట్ల పంపకంలోఏ ˆమ్మల్ని సంప్రదించకుండ ాటికెట్లుకేటాయిం చడంపై ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల్లో వామపక్షాలను 'ఓడ దాటిన దాకా ఓడ మల్లయ్య, ఓడ దాటినంక బోడ మల్లయ్య' అన్నట్టు ముఖ్యమంత్రి కేసీఆర్ వామపక్షాలను మిత్ర ద్రోహం చేశారనివారు అన్నారు.నియోజకవర్గంలొ వివిధ పాఠశాలలో అనేక మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పి పాఠశాలలను బాగు చేయలేదనివారు అన్నారు.ఈ కార్యక్రమంలోసిపిఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి నరసింహ పాల్గొన్నారు.



# చంద్రయాన్ 3 సాఫ్ట్ ల్యాండింగ్ కార్యక్రమాన్ని వీక్షించిన విద్యార్థులు

**భువనగిరి, ఆగస్టు 23 (మనం న్యూస్):** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో భారత దేశ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న చంద్రయాన్ 3 మిషన్ ప్రాజెక్టును బుధవారం చంద్రయాన్ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగడాన్ని లైవ్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని రెసిడెన్షియల్ మోడ్ పాఠశాలల విద్యార్థులు వారి వారి పాఠశాలల్లో వీక్షించారు. అలాగే జెడ్పి నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు వారి వారి ఇండ్లలో లైవ్ కార్యక్రమాన్ని చూశారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 42 రెసిడెన్షియల్ పాఠశాలలలు,150 కి పైగా నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి విద్యార్థులు దాదాపు 2000 మంది వీక్షించారని తెలిసింది.చంద్రయాన్ 3 సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతమైన సందర్భంగా జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వీరారెడ్డి, విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి చంద్రయాన్ 3 ప్రాజెక్టు విజయవంతమైన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.



# వలిగొండ మార్కెట్ చైర్మన్ గా పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి



**వలిగొండ, ఆగస్టు 23 (మనం న్యూస్):** దోనూర్ ప్రతాపరెడ్డి ఫంక్షన్ హాల్లో బుధవారం వలిగొండ మార్కెట్ చైర్మన్ గా పైళ్ల రాజా వర్ధన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాదా శంకర్ గౌడ్, లింగరాజుపల్లి సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ, దాసిరెడ్డిగూడెం సర్పంచ్ కొమురెల్లి సంజీవరెడ్డి, పబ్బు నరసింహ గౌడ్, కందుల మహేష్, కోల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొని పైళ్ల రాజా వర్ధన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రయాన్-3 విజయవంతం పట్ల ముస్లిం మైనార్టీలు సంబరాలు



**మిర్యాలగూడ ఆగష్టు 23 (మనం న్యూస్) :** చంద్రయాన్-3 విజయవంతం పట్ల ముస్లిం మైనార్టీలు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం సాయంత్రం స్థానిక ఆరఫత్ మస్జిద్ ఆవరణలో స్వీట్లు పంపిణీ చేసి సంతోషాన్ని ప్రకటిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రుడిపై ఇప్పటి వరకు ఏ దేశం దక్షిణ ధృవంపై దిగ లేదని, విక్రం లాన్ డర్ దిగి ప్రపంచ రికార్డు సృష్టించినదని మైనారిటీ నాయకులు అన్నారు. చందమామను ముద్దాడి అంతరిక్షంలో భారత్ ఖ్యాతిని చాటిందని, ఇందుకు నిరంతరం రేయింబవళ్లు శ్రమించిన ఇస్రో ఛైర్మన్ రాధాకృష్ణన్, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు రెహ్మాన్ ఖాన్, షాదీఖానా కమిటి ఛైర్మన్ హాఫీజుద్దిన్ పాష, ముఫ్తీ మొహమ్మద్ ఇమ్రాన్ మజాహరి, మొహమ్మద్ అబ్దుల్ అల్లాం పాషా, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు



**భువనగిరి, ఆగస్టు 23 (మనం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం భారతదేశ వ్యాప్తంగా సంబరాలు జరుపుకోవడానికి అవకాశం సృష్టించినటువంటి ఇస్రో శాస్త్రవేత్తలకు మరియు వారికి సహకరించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి అభినందనలు తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు అభివృద్ధి చెందినయమని చెప్పుకుంటున్నటువంటి దేశాలు కూడా సాధించలేని ఘనతను ఈనాడు భారతదేశం సాధించడం, చంద్రయాంత్రి ప్రయోగం విజయవంతం కావడం భారతీయులంతా సంబరాలు చేసుకోవడమే కాదు ప్రపంచంలో మీట్ అయినటువంటి నాయకుడుంటే ఏ విధంగా విజయాలు సాధించవచ్చు భారతీయ జనతా పార్టీ సారధ్యంలోని భారత ప్రభుత్వం ఈరోజు ఈ విజయాన్ని సాధించిందని, దీనికి పూర్తిగా సహకరించినటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీకి భువనగిరి పట్టణ పార్టీ తరపున మరియు భారత దేశ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్తా, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ మాయదశరథ, జిల్లా కార్యదర్శి మరియు కౌన్సిలర్ రత్నపురం బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దాపురం శ్రీశైలం, మానుకోట ఇంచార్జ్ సంతోష్, నరసింహ చారి, లక్ష్మణ్ గారు కృష్ణ చారి, కొండల గారు వీరు, జాఫ్నర్, శరత్, సంతు, కిరణ్, మహమ్మద్ పాల్గొన్నారు.

# కలలో కూడా ఊహించని అభివృద్ధి

– ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి, ఆగస్టు 23 (మనం న్యూస్):** కలలో కూడా ఊహించని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహిస్తున్నారని భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు స్థానిక ఎం.ఎన్.ఆర్. ఫంక్షన్ హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి నియోజక వర్గ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం జరిగింది. భువనగిరి నియోజక వర్గ పరిధికి సంబంధించిన దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది చాలా సంతోష సమయమని, దివ్యాంగులకు వెయ్యి రూపాయలు ఆసరా పెన్షన్ పెంచుతూ రూ.3016 నుండి రూ.4016లు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. గతం ఎలా ఉంది, ఇప్పుడు ఎలా వుంది, కలలో కూడా ఊహించని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ఈరోజు కళ్లారా చూస్తున్నామని, దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని పథకాలను మన ముఖ్యమంత్రి దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఎలా తెలంగాణను అభివృద్ధి చేయాలని ముందే ఆలోచించి పెట్టుకున్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా కరెంటు సమస్యలను పట్టించుకోలేదని, రాష్ట్రం సిద్ధించుకున్న తర్వాత 24 గంటల కరెంటు గొప్పతనం మన రాష్ట్రానిదేనని, ప్రతి గ్రామం నుండి మండలానికి, జిల్లాకు రోడ్ల సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్ని రంగాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. భువనగిరి నియోజక వర్గంలో మొత్తం 31,744 మంది ఆసరా పెన్షన్లు పొందుతున్నారని తెలిపారు. సంపదను పేదలకు పంచుతున్నట్లు తెలిపారు. ఈరోజు సంక్షేమ పథకాలను పెంచుకున్నామని, బిసిబంధు,



మైనారిటీ బంధు పథకాలను చేపట్టామని, ప్రభుత్వ ఫలాలను ఎలాంటి మధ్య దళారులు లేకుండా డైరెక్టుగా లబ్దిదారుల బ్యాంక్ అకౌంట్లలో జమ చేయడం జరుగుతున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టరు టి.వినయ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి మెదక్ పర్యటనలో దివ్యాంగులకు వెయ్యి రూపాయలు పెంచుతూ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారని తెలిపారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా జిల్లాలో 13,442 మంది దివ్యాంగుల పెన్షనారులకు రూ.3016 చొప్పున 4 కోట్ల 5 లక్షల పంపిణీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచినందున ఒక కోటి 34 లక్షలు అదనంగా ఈనెల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే బీడీ టేకేదారులకు కొత్తగా రూ.లు 2016 పెన్షన్ అందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో సుపరిపాలన దినోత్సవం జరుపుకున్నామని, పెన్షన్ల కోసం ఎవరినీ అడగవద్దని, దరఖాస్తు ఇచ్చే అవసరం లేదని, అన్ని కంప్యూటరైజేషన్ అయ్యాయని, ఎలాంటి దరఖాస్తులు లేకుండా వారి అకౌంట్ లోనే డబ్బులు జమ అవుతాయని, దీనికి కారణం సుపరిపాలన అని అన్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం తర్వాత ఆనాటి ఉద్యమనేత ఈనాటి ముఖ్యమంత్రి తెలంగాణ కలలను సార్థకం చేశారని, ఒక్క యాదాద్రి భువనగిరి జిల్లాలోనే 22 కోట్ల 38 లక్షల రూపాయలు ఆసరా పెన్షన్లు క్రింద ఇస్తున్నారని, అలాగే రైతుబంధు, రైతుబీమా అందిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆగకుండా అమలు చేస్తున్నారని, సాగునీరు, తాగునీరు రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని, గత 9 సంవత్సరాల ప్రగతిని మనం గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్, భువనగిరి ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, ఎంపిపిలు ప్రభాకరరెడ్డి, సుధాకర్ గౌడ్, ఎన్.రమేశ్, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, జడ్పిటిసి లు గోలి ప్రణతి, కోట పుష్పలత, వాకిటి పద్మ, మండల అభివృద్ధి అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన ఆసరా పెన్షన్ ఉత్తర్వుల కాపీలను బహూకరించారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సీట్ల కేటాయింపులో బిఆర్ఎస్ అన్యాయం

## వలిగొండలో రాస్తారోకో...



**వలిగొండ, ఆగస్టు 23 (మనం న్యూస్):** ఎస్సీ, ఎస్టీ, బీసీలను రాజకీయంగా ఆర్థికంగా విద్య పరంగా అన్యాయం చేస్తున్నది ప్రభుత్వం అన్నారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదిరాందేవ్ వలిగొండలో బుధవారం మంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో బీసీలకు అత్యధిక సీట్లీయాలని, విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, రాస్తారోకో చేస్తుంటే పోలీసులు బీసీ విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. టిఆర్ఎస్ ప్రకటించిన 115 సీట్లలో 60 శాతంబీసీలకు బిచ్చం వేసినట్టుగా 20 టికెట్లు ఇస్తారా, అరశాతం లేని వారికి 12 సీక్రెట్లు కేటాయిస్తారా, ఎస్సీ ఎస్టీ బీసీలు జెండాలు మోస్తందుకు జేజేలు కొడతందుకా అన్నారు. ఇప్పటికైనా వెంటనే సవరించి అత్యధిక ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని, అన్ని పార్టీలు బీసీలకు 70టికెట్లు కేటాయించాలని, లేని పక్షంలో పార్టీలను చిత్తుచిత్తుగా ఓడిస్తాం రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండబోయిన శంకర్, వేముల అనిల్ కుమార్, మరి మధు, రాజ్ కుమార్, సాగర్, అనూష, లత మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ రాక

**మోత్కూర్, ఆగష్టు 23(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఎల్ ఎన్ గార్డెన్ లో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని అనంతరం ఇటీవలే సీఎం కెసిఆర్ వికలాంగులకు 3016 రూ, నుండి 4016 రూపాయలకు పెంచిన ప్రొసీడింగ్ లను పంపిణీ చేయనున్నారని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ విలేకరులకు తెలిపారు కావున ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్ళు, విద్యార్థి యువజన విభాగం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రిపోర్టర్ కిషన్ ను పరామర్శించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు షానూర్



**భువనగిరి, ఆగస్టు 23(మనం న్యూస్):** ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొల్లెపల్లి కిషన్ (రిపోర్టర్) మాతృమూర్తి బొల్లెపల్లి వెంకమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఈ సందర్భంగా బుధవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ మరియు జిల్లా కమిటీ సభ్యులు స్వగ్రామం వెళ్లి పరమార్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పై దాడికి ఖండన : శేపూరి రవీందర్



**చిట్యాల, ఆగస్ట్ 23(మనం న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన హామీల అమలుపై ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో భాగంగా బిజెపి నకిరేకల్ నియోజకవర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముట్టడి చేసిన బిజెపి కార్యకర్తల నాయకుల పైన అధికార పార్టీ నాయకులు దాడి చేయడం జరిగింది.ఇలాంటి ఎమ్మెల్యేని రాబోయే ఎన్నికల్లో ఓడించి తీరుతమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్ హెచ్చరించారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాటల్లో పేపర్ల ప్రకటనలో మాత్రమే వైకుంఠం చూపిస్తుందని పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పేద ప్రజల అవసరాలను ఆసరాగా వాడుకొని ఇదిగో పథకం అదిగో పథకం అంటూ నానా పథకాలు ప్రవేశపెట్టి ఆశ చూపెడుతూ ఒక్క నిరుపేద కుటుంబానికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు గాని దళిత బంధు పథకం గాని బీసీ బందు గాని నిరుద్యోగ భృతి గాని ఇచ్చిన దాఖలాలు లేవు. నకరికల్లు నియోజకవర్గం లోని పేద ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ అడగడానికి ప్రశ్నించడానికి వస్తే దౌర్జన్యంగా బిజెపి కార్యకర్తల పైన నాయకుల పైన దాడులు చేపిస్తున్నారు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ స్థాయిలో ఉన్న పదాధికారులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వలిగొండలో ఘన స్వాగతం



**వలిగొండ, ఆగస్టు 23 (మనం న్యూస్):** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ నల్లగొండ జిల్లాలోని ఆలియా పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్త బద్దెపాక విగ్నేష్ పాదయాత్రకు బుధవారం మండల కేంద్రంలోని యూత్ కాంగ్రెస్ తరపున పట్టణ అధ్యక్షుడు బత్తిని నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విగ్నేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సయ్యద్ బాబా, గుండాల సాయికుమార్, పుష్కారి లింగస్వామి, గొలుసుల దుర్గాప్రసాద్, బత్తిని శివ, నరేష్, మహేందర్, వెంకటేష్, ఈతాప రాములు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

**– రాష్ట్ర రైతుసంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం**

**హుజూర్‌నగ ర్,ఆగస్టు23,మనంన్యూస్:** సాగర్ ప్రాజెక్ట్‌లో 518అడుగుల నీటిమట్టం ఉందని వెంటనే సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని రాష్ట్ర రైతుసంఘం నాయకులు దుగ్గి బ్రహ్మం అన్నారు. బుధవారం పట్టణంలోని రైతుసంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఏకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభుత్వం వైపు చూస్తున్నారని, నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలని లేని యడల రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో సాగర్‌ను ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు దేవరం నాగిరెడ్డి, గుర్రం నరేందర్‌రెడ్డి, పులిచింతల వెంకట్‌రెడ్డి, సైదులు, రాము, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, సైదిరెడ్డి, రజినీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థికి రూ. 25వేల ఆర్థికసాయం



**హుజూర్‌నగర్,ఆగస్టు23,మనంన్యూస్:** హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ డా. రావూరి శివప్రసాద్ సతీమణి రూప జన్మదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇంటర్ విద్యార్థికి రూ. 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్మన్ డా. రావూరి శివప్రసాద్ మాట్లాడుతూ.... ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని తన సతీమణి రూప జన్మదినం సందర్భంగా నిరుపేద విద్యార్థి చదువులకు అవసరమగు ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యేను కలిసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**చండూరు,**
**ఆగస్టు 23( మనం న్యూస్) :**

మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని చండూరు మండల బిఆర్‌ఎస్ నాయకులు బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎమ్మెల్యే టికెట్ కన్ఫామ్ కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, ఉజ్జిని అనిల్ రావు, బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్, ఇరిగి గురునాథం, అద్దంకి కిరణ్ కురుపాటి వెంకటేశ్వర్లు, దాసరి నరేష్, ముక్కం రాజు గౌడ్, భూతరాజు పరమేష్, ఇరిగి రామకృష్ణ, పాల్గొన్నారు.

## పిల్లి రామరాజు ముఖ్య కార్యకర్తల సమావేశం

-- కార్యకర్తల అభిప్రాయ సేకరణ
-నల్లగొండ నుండి స్వతంత్ర అభ్యర్థిగా బడిలో ఉంటా
-- ప్రజల ఆశీర్వాదంతో గెలుస్తా పిల్లి రామరాజు



**నల్గొండ, ఆగస్టు 23( మనం ప్రతినిధి) :** టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు మంగళవారం నల్గొండలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి ప్రజా సేవలో ఉన్న నా కుటుంబం కింది నుంచి వచ్చాం ప్రజాసేవకు ఆస్తులు అన్ని అమ్ముకోవడానికైనా సిద్ధం ఎవరి బెదిరింపులకు ప్రలోభాలకు భయపడేది తలగేది లేదు కార్యకర్తల అండదండలతో ప్రజల ఆశీర్వాదం కోసం ఎమ్మెల్యేగా పోటీ చేస్తా ఒక నాయకుడి కోసం ఎన్నో అవమానాలు ఎదుర్కొని పనిచేశా నన్నే రాజకీయంగా అనగ తొక్కాలని చూశారు చాలా బాధ కలిగిందన్నారు. గత 20 సంవత్సరాల నుండి గెలిచిన వ్యక్తి కోమటిరెడ్డి, ఓడిపోగానే నియోజకవర్గాన్ని వదిలి పారిపోయాడని, వారికి రాజకీయాలు తప్ప ప్రజలు అవసరం లేదని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఓ రాజకీయ అవకాశవాది, స్వార్థపరుడు అని విమర్శించారు. స్థానికులే ఎమ్మెల్యేలుగా రావాలని, ప్రజలలోకి స్థానికేతను బలంగా తీసుకుపోతామని తెలిపారు. ఒక్కసారి అవకాశం అని గెలిచిన ఎమ్మెల్యే ప్రజలకు సేవ చేస్తున్న నన్ను ఒక బీసీ నాయకుడని గంగెడ్లోడు అని అవహేళన చేయడం అగ్రకుల అహంకారానికి నిదర్శమని తెలిపారు. కార్యకర్తల మద్దతు ధరల అభీష్ట మేరకు స్వతంత్ర అభ్యర్థిగా ఉంటానన్నారు. టిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షుడిగా నన్ను సంప్రదించకుండానే నా పదవిని తొలగించారన్నారు. పార్టీ కోసం ఎంతో కృషి చేశానన్నారు. ఎవరి మాటలకు తలొగ్గే పరిస్థితి లేదు, త్వరలో 50వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తానని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని, కెసిఆర్ తోనే కొనసాగుతానని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని, పార్టీకి రాజీనామా చేసే ప్రసక్తే లేదని తెలిపారు.

## నిరుపేదల ఆపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

**హుజూర్‌నగర్,**
**ఆగస్టు23,మనంన్యూస్:**
నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన లబ్దిదారులకు మంజూరైన రూ. 1,33,500ల విలువైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి పలు వార్డులలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా అమలవుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, కేఎల్ఎన్‌రావు, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండఅమర్, మీసాల కిరణ్‌కుమార్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, శీలం సైదులు, యడ్ల విజయ్, లబ్దిదారులు పాల్గొన్నారు.



## బీసీలకు స్కీమ్స్..అగ్ర కులాలకు అసెంబ్లీ టికెట్లా

**ఇదెక్కడి సామాజిక న్యాయం..!**

**బీ ఆర్ ఎస్ తీరుపై ఈ నెల 24న నిరసనలు, ధర్నాలు**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగం గౌడ్..!**



**మిర్యాలగూడ ఆగష్టు 23 (మనం న్యూస్) :** అరశాతం ఉన్న రెడ్లకు 40 టికెట్లు ఇచ్చి 62 శాతం ఉన్న బీసీలకు 23 సీట్లనే ఇచ్చిన బీ ఆర్ ఎస్ పార్టీ ని రానున్న ఎన్నికల్లో ఓడిస్తామని స్కీమ్స్ బీసీలకు, ఇతర అణగారిన వర్గాలకు అసెంబ్లీ టికెట్లు అగ్ర కులాలకు ఇస్తారా అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ప్రశ్నించారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. బీ ఆర్ ఎస్ పార్టీ బీసీలకు చేసిన అన్యాయం పై ఈ నెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే విగ్రహాల ఎదుట నిరసనలు, ధర్నాలు చేయ నున్నట్లు తెలిపారు. ఈనెల 24 న రాష్ట్ర వ్యాప్తంగా అంబెద్కర్ , పూలే విగ్రహాల వద్ద నిరసనలు, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీలలో 136 కులాలు ఉంటే 5 కులాలకే టికెట్లు ఇవ్వడం ఏమిటన్నారు. బీఆర్ఎస్ పార్టీలో సామాజిక న్యాయం లేదని బీసి ద్రోహుల పార్టీ అన్నారు. ఈటెల ను బర్తరఫ్ చేసిన మంత్రి స్థానాన్ని మరో రెడ్డికి కేటాయించేందుకు చూస్తున్నారని ఆరోపించారు. బీ ఆర్ ఎస్ పార్టీలో మోసపోయిన అభ్యర్థులతో ఇదే నెల 26న హైదరాబాద్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. 60 మంది అగ్రకులాలకు కేటాయించిన అభ్యర్థులను ఎలా ఓడించాలో ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, రవి, రాంబాబు యాదవ్, శేఖర్, సతీష్ పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఘోర పరాభవం తప్పదు

..బిఆర్ఎస్ నాయకులు మర్రి అనిల్ కుమార్



**మోత్కూరు,**

**ఆగష్టు 23(మనం న్యూస్):**
రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఘోర పరాభవం తప్పదని బి .ఆర్ .ఎస్ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు.వ ఖందే అభ్యర్థులను ప్రకటిస్తే పార్టీ లో ఏమైనా అంతర్గత విబేధాలు వివాదాలు వస్తే చూస్తూ చలికాచుకుందామనుకొని పగటి కళలు కన్న ప్రతిపక్షాలు పూర్తిగా నిరాశ నిస్పృహలోకి వెళ్లాయని దిక్కుతోచని పరిస్థితి లోకి నెట్టివేయబడ్డాయి.దమ్ముంటే నిజామాబాద్ లో పోటీ చేయాలని ఒక ప్రతిపక్ష నాయకుడు ,దమ్ముంటే గజ్వేల్ లోనే పోటీ చేయాలని మరో ప్రతిపక్ష నాయకుడు ఇదివరకు పదే పదే మాట్లాడేవారని అన్నారు దీనిని సవాల్ గ తీసుకున్న కెసిఆర్ రెండు దిక్కుల పోటీ చేస్తుండటం తో కంగుతిన్న ప్రతిపక్ష నాయకులు కెసిఆర్ ఓటమి భయంతో రెండు దిక్కులలో పోటీ చేస్తుండు అని శికండి మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారుసొంత నియోజకవర్గం కొడంగల్ లో ఓడిపోయిన రేవంత్ రెడ్డి పనికిమాలిన సవాళ్లు విసురుకుంటూ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతూ , ఇష్టం వచ్చిన రీతిలో దూషిస్తే జనాలలో పలుచన ఇతడు కానీ పెద్దగా కాడు అని హితవు పలికారుతెలంగాణ రాష్ట్రాన్ని బాగు చేయాలనే తాపత్రయం ,ఆకాంక్ష లు ఉండి తెలంగాణ ప్రజలకు మనస్ఫూర్తిగా మంచి చేయాలనే కోరిక ఉంటె పథకాలైన , వ్యూహాలైన వాటంతట అవ్వే పుట్టుకొస్తాయి .కానీ ఢిల్లీ కేంద్రంగా గల పార్టీలకు రాష్ట్రం పై రాష్ట్ర ప్రజలపై కృత్రిమ ప్రేమను ప్రదర్శించే ప్రతిపక్షాలకు రానున్న ఎన్నికల్లో ఘోర పరాభవం తప్పదని తెలిపారు.

## సబ్సిడీపై ట్రైకోడెర్మా విరిడి జీవన ఎరువు

**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 23 ,(మనం న్యూస్):** ట్రైకోడెర్మా విరిడితో పత్తి, కంది మరియు కూరగాయలు, పండ్ల తోటలు మొదలగు మెట్ట పంటలలో వేరు కుళ్ళు తెగులు మరియు కందిలో ఎండు తెగులు రాకుండా ఉపయోగపడుతాయని, రైతులు దీనిని ఉపయోగించుకొని తెగుళ్ల నుండి రక్షణ పొంది అధిక లాభాలు పొందగలరని, కావాల్సిన రైతులు ఆత్మకూర్ రైతు వేదిక యందు వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి తగిన రుసుము చెల్లించి పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.